Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 364 | హైదరాబాద్ | బుధవారం | 18 -09 - 2024 | పేజీలు: 8 | రూ.3/-




# నియంత పాలనలో మగ్గిన తెలంగాణ

- పదేళ్ల నియంతృత్వ సంకెళ్లు తెంచాం
- మాది ఫామ్‌మౌజ్ పాలన కాదు
- ప్రజాపాలనోత్సవంలో సిఎం రేవంతరెడ్డి
- అమరుల స్థూపం వద్ద నివాళి..
- పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్17:** గడిచిన పదేళ్లు నియంత పాలనలో తెలంగాణ మగ్గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ అస్థిత్వం అంటే.. కుటుంబ పాలన కాదన్న రేవంత్ రెడ్డి, తెలంగాణలో పాలన బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేదదీరడానికి తాను ఫాంహౌస్ సీఎంను కాదు.. పనిచేసే ముఖ్యమంత్రిని అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఐక్యత, సమైక్యతను దెబ్బతీసేందుకు కొంతమంది ప్రయత్నం చేస్తున్నారని విరుచుకుపడ్డారు. లోతైన ఆలోచన చేసి సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా జరపాలని నిర్వహించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో రాజకీయం లేదని, ఇందులో రాజకీయ ప్రయోజన కోణంలో

వివరాలు 2లో

# అమెరికాలో క్వాడ్ సమ్మిట్

- 21 నుంచి యూఎస్‌లో పర్యటించనున్న మోడీ



**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,సెప్టెంబర్17:** ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన ఖరారయ్యింది. ఈనెల 21 నుంచి 23 వరకు మూడు రోజుల పాటు మోదీ అమెరికాలో పర్యటించనున్నారు. జో బైడెన్ ఆధ్వర్యంలో డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో జరగబోయే క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొననున్నారు. ఈ సమ్మిట్‌కు ప్రధాని మోదీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, జపాన్ పీఎం ఫుమియో కిషిడా సమావేశమవుతారు. ఈ సమ్మిట్ ఈసారి భారత్ లో జరగాల్సి ఉంది. అయితే అమెరికా విజ్ఞప్తి మేరకు 2025లో క్వాడ్ సమ్మిట్ భారత్ లో నిర్వహించనుంది. సెప్టెంబర్ 22న ప్రవాస భారతీయులను ఉద్దేశించి మోదీ ప్రసంగించనున్నారు. ఈ ఈవెంట్‌కు 24 వేల మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉంది. సెప్టెంబర్ 23న న్యూయార్క్‌లో జరిగే యూఎన్ సమ్మిట్ ఫర్ ధి ప్యూచర్ లో ప్రధాని మోదీ పాల్గొననున్నారు.



## తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిన రోజు: డిప్యూటీ సీఎం భట్టి

**తెలంగాణవీణ/హైదరాబాద్/ఖమ్మం,సెప్టెంబర్17:** తెలంగాణ ప్రజలకు 1948 వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన నిజాం నిరకుంశ పాలన నుంచి విముక్తి లభించిందని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా ఉత్సవాలు నిర్వహిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఖమ్మం పరేడ్ గ్రౌండ్ లో ప్రజాపాలన ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. 76 ఏళ్ల కిందట ఇదే రోజున తెలంగాణకు నాటి హైదరాబాద్ సంస్థానం రాజుల పాలన నుండి విముక్తి లభించి, ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రాజీవ్ విగ్రహావిష్కరణ

- చేతనైతే ఇచ్చిన హామీలు అమలు చేయండి
- రైతుబంధు వెంటనే ఇచ్చి నిజాయితీ చూపండి
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ
- తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన కెటిఆర్



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్17:** ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే సచివాలయం ఎదుట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని స్థాపించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను మాజీ మంత్రి ఆవిష్కరించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టారని.. ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికి రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ కంప్యూటర్ కనిపెట్టాడని రేవంత్ రెడ్డి చెప్తున్నారని... కంప్యూటర్ కనిపెట్టిన ఛార్లెస్ బాబేజ్ ఆత్మ ఎక్కడున్నా బా ధపడుతుందంటూ ఎద్దేవా చేశారు. మీకు చేతనైతే హామీలు అమలు చేయండి.

వివరాలు 2లో

## తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రాణి కుముదిని



**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్17:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాణి కుముదిని నియమితులయ్యారు. ప్రస్తుత కమిషనర్ పార్థసారధి పదవీకాలం ఈ నెల ఎనిమిదో తేదీతో ముగియడంతో ఆయన స్థానంలో రాణి కుముదిని నియమిస్తూ గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ఆదేశాలు జారీ చేశారు. మూడేళ్లపాటు రాణి కుముదిని ఎస్ఈసీగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 1988 బ్యాచ్‌కు చెందిన కుమిదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. కేంద్ర సర్వీసుల అనంతరం తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా విధులు చేపట్టారు. 2023 ఎన్నికలకు ముందు పదవీ విరమణ చేశారు. అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ఆమెని తిరిగి అదే హోదాలో కొనసాగించింది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నూతన ఎస్ఈసీ నియామకం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఢిల్లీ సిఎంగా అతిశి

- ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన ఆప్



**తెలంగాణవీణ/న్యూఢిల్లీ,సెప్టెంబర్17:** ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయడంతో..ఆయన స్థానంలో అతిషీని తదుపరి సిఎంగా ఆప్ నేతలు ఎన్నుకున్నారు. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని అరవింద్ కేజీవ్రాల్ ప్రకటించిన నేపథ్యంలో తర్వాత సిఎంగా ఎవరు బాధ్యతలు తీసుకుంటారనే ఉత్కంఠకు తెరపడింది. రాష్ట్ర మంత్రి అతిషిని ఢిల్లీ కొత్త సిఎంగా కేజీవ్రాల్ ప్రకటించారు. సిఎంగా ఆతిషి బాధ్యతలు చేపడతారని ఆయన వెల్లడించారు. సిఎంగా ఎవరిని నియమించాలని పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులతో కేజీవ్రాల్ చర్చించారు. అనంతరం శాసనసభా పక్ష సమావేశంలో మంత్రి అతిషి పేరును ప్రతిపాదించారు కేజీవ్రాల్.ఈ ప్రతిపాదనకు శాసనసభాపక్షం ఆమోదం తెలిపింది.ఇక, మంగళవారం సాయంత్రం కేజీవ్రాల్ సిఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. సాయంత్రం లెఫ్ట్ నెంట్ గవర్నర్ ను కలిసి తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కు అందజేయనున్నారు. సిఎం పదవికి రాజీనామా చేయనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్ సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రజలు తనకు సర్టిఫికెట్ ఇచ్చేంతవరకూ ముఖ్యమంత్రి పదవిలో ఉండబోనని స్పష్టంచేశారు. సీఎం కుర్చీ నుంచి దిగిపోయి.. మధ్యంతర ఎన్నికలకు వెళ్లి ప్రజల్లో తన విశ్వసనీయతను

వివరాలు 2లో

# పటేల్ కృషితోనే తెలంగాణకు విమోచనం

- ఆపరేషన్ పోలోతో విముక్తి కల్పించిన ఉక్కుమనిషి
- విమోచనోత్సవాలపై ఇంతకాలం రాజకీయం
- పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించిన కిషన్ రెడ్డి



2లో

# బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

- అత్యధికంగా 30లక్షల ఒకవేయికి వేలం
- పోటీపడి దక్కించుకున్న బిజెపి నేత కొలను శంకర్ రెడ్డి
- లడ్డూను ప్రధాని మోడీకి అంకితమిస్తున్నట్లు ప్రకటన




**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్17:** బాలాపూర్ గణపతి లడ్డూ మరోసారి రికార్డు ధర పలికింది. ప్రతి సంవత్సరం కొత్త రికార్డులు సృష్టించుకొని బాలాపూర్ గణెళిష్ లడ్డూ పైపైకి వెళ్తోంది. ఈసారి కూడా అందరి అంచనాలకు తగ్గట్టుగానే పోటాపోటీగా వేలం సాగింది. కొత్తగా తీసుకొచ్చిన రూల్ ప్రకారం ముందుగా గతేడాది లడ్డూ అమ్ముడుపోయిన ధర డబ్బులు డిపాజిట్ చేస్తేనే ఈసారి వేలంలో పాల్గొనే అవకాశం ఇచ్చారు. అందుకే చాలా తక్కువ మంది ఈ డబ్బులు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొన్నారు. గతేడాది 27 లక్షలకు లడ్డూ వేలంలో అమ్ముడుపోయింది. దీంతో ఆ 27 లక్షలు డిపాజిట్ చేసిన కొద్ది మంది మాత్రమే ఈ వేలంలో పాల్గొన్నారు. గతేడాది ఆక్షన్‌లో పాల్గొన్న దయానందరెడ్డి కూడా ఈసారి 27 లక్షలు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. పోటీలో ఉన్నది తక్కువ మంది అయినప్పటికీ

వివరాలు 2లో

# హైదరాబాద్‌లో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్17:** నగరంలో ప్రశాంతంగా వినాయక నిమజ్జనాలు జరుగుతున్నాయని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. గతేడాది మాదిరి నిమజ్జనాలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. బాలాపూర్ గణేశుడిని కూడా త్వరగా నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. వినాయక నిమజ్జనంలో భాగం నగరంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సీపీ ఆనంద్ తెలిపారు. షిఫ్ట్ ల వారీగా 25 వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని, ఇంకా 20, 30 వేల విగ్రహాల నిమజ్జనం పెండింగ్ లో ఉండొచ్చని, అయి కూడా రేపు ఉదయంలోపు నిమజ్జనం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని సీపీ చెప్పారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు ప్రజారవాణాను వినియోగించుకోవాలని సూచించారు.

## రాష్ట్రంలో తొలి కంటెయినర్ పాఠశాలను ప్రారభించబోతున్న మంత్రి సీతక్క...

**తెలంగాణవీణ/ములుగు,సెప్టెంబర్17:** జిల్లాలో తొలి కంటైనర్ స్కూల్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు . కన్నాయిగూడెం మండలంలోని కాంతనపల్లి అటవీ ప్రాంతంలో బంగారుపల్లి ఆవాస గ్రామంలో రూ.13 లక్షలతో ఏర్పాటు చేసిన కంటైనర్ స్కూల్ ను సీతక్క మంగళవారం ప్రారంభించారు. ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర్ పాల్గొన్నారు. ప్రస్తుతం గుడిసెలో నడుస్తున్న పాఠశాల శిధిలావస్థకు చేరుకుంది. అటవి ప్రాంతం కావడంతో కొత్త పాఠశాల భవన నిర్మాణానికి అటవీ అధికారులు అనుమతులివ్వలేదు. దీంతో ఇక్కడ కంటెయినర్ పాఠశాలను సీతక్క ఏర్పాటు చేశారు. ఈ కంటెయినర్ స్కూల్ 25 అడుగుల వెడల్పు, 25 అడుగుల పొడవు ఉంటుంది. ఇందులో ఇద్దరు టీచర్లు పనిచేస్తుండగా..వారితో పాటు విద్యార్థులు సౌకర్య వంతంగా కూర్చునే విధంగా కంటేయినర్ స్కూల్ ను ఏర్పాటు చేశారు.

## సుప్రీం బుల్‌డోజర్ ఆదేశాలు

# హైడ్రాకు వర్తించవు

### - స్పష్టం చేసిన కమిషనర్ రంగనాథ్

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్17:**బుల్డోజర్ న్యాయాన్ని ఆపాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. ఆ ఆదేశాలు హైడ్రాకు వర్తించవని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని నేరస్థులు, నిందితుల ఆస్తుల కూల్చివేతలకు మాత్రమే సుప్రీం ఆదేశాలు వర్తిస్తాయన్నారు. చెరువులు, నాలాలు, ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించి నిర్మించిన వాటిని మాత్రమే హైడ్రా కూల్చివేస్తుందని స్పష్టం చేశారు. నేరస్థులు, నిందితులకు సంబంధించిన ఎలాంటి ఆస్తుల జోలికి హైడ్రా వెళ్లడం లేదని రంగనాథ్ పేర్కొన్నారు. బహిరంగ స్థలాలు, రైల్వే ఆస్తులు, నీటి వనరుల ఆక్రమణల తొలగింపులో తమ ఆదేశాలు వర్తించవన్న సుప్రీంకోర్టు ఆదేశాలను రంగనాథ్ గుర్తుచేశారు. హైడ్రా కూల్చివేతలపై ఇటీవల పలువురు న్యాయస్థానాలను ఆశ్రయించారు. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా కూల్చివేతలు చేస్తుందని, న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది.తాజాగా సుప్రీంకోర్టు ఆదేశాలు రావడంతో రంగనాథ్ స్పందించారు. హైడ్రాకు వర్తించవని స్పష్టం చేశారు.




# ఢిల్లీ సిఎంగా అతిశి

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షించుకుంటా నని ప్రకటించారు. మద్యం విధానానికి సంబంధించిన కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేజ్రీవాల్ గతవారమే తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ క్రమంలోనే మంగళవారం కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేయనున్నారు. ఈమేరకు లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) వీకే సక్సేనాను కలిసేందుకు ఆయన అపాయింట్‌మెంట్ కోరగా సాయంత్రం 4.30 గంటలకు సమయం కేటాయించినట్లు రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి. కేజ్రీవాల్ రాజీనామాను ఎల్జీ ఆమోదించిన తర్వాత.. కొత్త సీఎంగా ఆతిశీ పేరును ఆప్ ఎమ్మెల్యేలు గవర్నర్‌కు సమర్పించనున్నారు. సెప్టెంబరు 26–27 తేదీల్లో దిల్లీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. ఆ సమావేశాల్లోనే ఆతిశీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ఆప్ వర్గాలు వెల్లడించాయి. ఈసారి డిప్యూటీ సీఎంగా ఎవరినీ ప్రకటించే అవకాశాలు లేవని తెలుస్తోంది. దిల్లీ అసెంబ్లీకి వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే నవంబరులోనే మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలని కేజ్రీవాల్ డిమాండు చేస్తున్నారు. అయితే, ఎన్నికల సంఘం మాత్రం ముందస్తుకు సుముఖంగా లేదని తెలుస్తోంది. ఫిబ్రవరి లోనే ఈసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు సమాచారం. కాగా, మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ ఇటీవలే బెయిల్ పై విడుదల య్యారు. అయితే, బెయిల్ మంజూరు చేస్తూ.. సిఎం కార్యాల యానికి వెళ్లకూడదని, అధికారిక ÷ల్స్ పై సంతకం చేయకూ డదని కేజీను సుప్రీం కోర్టు ఆదేశించింది. దీంతో కేజ్రీవాల్ సిఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే.

## నియంత పాలనలో మగ్గిన తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

సెప్టెంబర్ 17ను చూడటం అవివేకమవుతుందని తెలిపారు. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లయినా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17 ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు. లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ప్రజాపాలన' దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహిస్తున్నారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత 'ఓ నిజాము పిశాచమా... కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని..' అన్న దాశరథీ కవితతో తన ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం అని.. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని అన్నారు. '4 కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు. నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టి కరిపించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు. ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు. ఆనాటి పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి.' అని సీఎం పేర్కొన్నారు.

# ఢిల్లీ పెద్దల మెప్పుకోసమే రాజీవ్ విగ్రహావిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

420 అడ్డగోలు హామీలు అమలు చేయండి. చేతనైతే రైతుబందు ఇవ్వండి వానాకాలంకు 14 రోజులే మిగిలింది. చేతనైతే కరెంటు సరిగా ఇవ్వండి. చేతనైతే పింఛన్లు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి. రేవంత్ రెడ్డి చేతనైతే మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చండి అంటూ హితవుపలికారు. పోలీస్ బండ్లల్లో డీజిల్ పోయడానికి నిధులు ఇవ్వడంలేదని విమర్శించారు. రామగుండంలో రూ.2 కోట్లు డీజిల్ బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు. అక్కడ బంకు వాళ్లు పోలీస్ బండ్లకు డీజిల్ పోయడం లేదని తెలిపారు. ఇంకో 14 రోజుల్లో వర్షాకాలం ముగుస్తుందని.. ఇప్పటికీ రైతు భరోసా ఇవ్వలేదని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.4000 అన్నారు అది లేదని.. మహిళలకు రూ. 2500 అన్నారని.. చేతనైతే అది ఇవ్వండి అంటూ వ్యాఖ్యలు చేశారు. సంవత్సరంలో 2 లక్షల ఉద్యోగాలు అని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అన్నారని... 9 నెలలు అయిపోయిందని ఉద్యోగాల ప్రస్తావన లేదని... చేతనైతే ఇవ్వని చేసి చుపెట్టాలన్నారు. ఈ రాష్ట్రంలో ఇంతవరకు పాలన అనేది లేదని..కానీ రేవంత్ రెడ్డి ఇవాళ ప్రజపాలన దినోత్సవం జరుపుతున్నారని మాజీ మంత్రి మండిపడ్డారు. గురుకులాల్లో విద్యార్థులు విష ఆహారం తిని అవస్థలు పడుతున్నారని తెలిపారు. గురుకుల విద్యార్థినులపై అఘాయిత్యాలు జరుగుతున్నాయన్నారు. గురుకుల టీచర్లను 2500 మందిని తీసీ పక్కన పెట్టారన్నారు. రాష్ట్రంలో పారిశుద్ధ్యం పడకేసిందని.. ఎక్కడ చూసినా చికెన్ గున్యాలు, డెంగ్యూలు, విష జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. పల్లెల్లో ప్రజలు దోమల బారిన పడుతున్న పిచికారి లేదన్నారు. హోంగార్డులకి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో హెల్త్ ఎమ్జర్గ÷న్సీ పెట్టే విధంగా పరిస్థితి ఉందన్నారు. ఏ ఇంట్లో చూసినా పిల్లలు జ్వరాల బారిన పడి బాధపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉంటే ఇవన్నీ పట్టించుకోకుండా కేవలం కేసీఆర్‌ను బీఆర్ఎస్ నాయకులను తిట్టడమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరోవైపు సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసనలకు కేటీఆర్ పిలునిచ్చిన విషయం తెలిసిందే. ముందుగా తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన తెలిపారు కేటీఆర్. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు హాజరయ్యారు.

# రెండో రాజధానిగా వరంగల్ అభివృద్ధి

### - ప్రజాపాలన జెండా ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి

**తెలంగాణవీణ/వరంగల్,సెప్టెంబర్17:** కాకతీయులు పాలించిన గొప్ప చరిత్ర ఉన్న వరంగల్ నగరాన్ని తెలంగాణకు రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో కార్యాచరణ రూపొందిస్తున్నామని ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వరంగల్ లో మంత్రి పొంగులేటి జెండా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చారిత్రాత్మక వరంగల్ నగర అభివృద్ధిపై మా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని.. వరంగల్ నగరాన్ని హైదరాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేయబోతున్నామన్నారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17వ తేదీకి ఒక ప్రత్యేకత ఉందన్న మంత్రి... హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైన సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలనా




దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాలు పోరాటాల ఫలితంగా ఈ విజయం సాధించుకున్నామంటూ..ఆ త్యాగధనులందరికీ నివాళు లర్పించారు. వరంగల్ నగరం వరద ముంపునకు గురికాకుండా వరద నీరు సాఫీగా వెళ్లడానికి నాళాలను నిర్మిస్తున్నామన్నారు. జిల్లాలో నిరాధారణకు గురైన చారిత్రాత్మక కాకతీయ కాలంనాటి గుడులను పునరుద్ధరించి ధూప దీప నైవేద్యాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.గత ప్రభుత్వం వరంగల్ లో నిర్మించ తలపెట్టిన కాళోజీ కళా క్షేత్రానికి శంకుస్థాపన చేసి గాలికి వదిలేసింది. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళాక్షేత్రం పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేశామని మంత్రి పొంగులేటి తెలిపారు. వరంగల్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు.ఆయన మంత్రి కొండా సురేఖతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వరంగల్ బస్ స్టాండ్ , ఏన్ ఎన్ ఎం.జంక్షన్ లో బల్దియా స్మార్ట్ సిటీ నిధులు రూ.60 లక్షల వ్యయం తో నిర్మించిన జంక్షన్ అభివృద్ధి పనులను న మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య , నగర మేయర్ గుండు సుధారాణి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్న పేట ఎమ్మెల్యే కే. ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ డా సత్య శారద, కమిషనర్ డా అశ్విని తానాజీ వాకడే పలువురు పాల్గొన్నారు.

# బాలాపూర్ లడ్డూ మరో రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

పోటీ మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పోటీలో ఉన్న కొద్దిమంది లడ్డూ కోసం హోరాహోరీగా తలపడ్డారు. చివరకు 30 లక్షల ఒక వెయ్యి రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు. గతేడాది ఈ లడ్డూను 27 లక్షల రూపాయలకు ఈయన దక్కించుకున్నారు. ఇసారి కూడా 27 లక్షలు డిపాజిట్ చేసి వేలంలో పోటీ పడి మరీ భారీ ధర చెల్లించి లడ్డూను ఇంటికి తీసుకెళ్లారు. గతేడాది లడ్డూ దక్కించుకున్న తర్వాత బాగా కలిసి వచ్చిందని అందుకే ఈసారి పోటీ పడి మరీ సొంత చేసుకున్నట్టు చెప్పుకొచ్చారు. బాలాపూర్ గణెళిశ్ లడ్డూ వేలంపాటలో ఈసారి రికార్డు స్థాయి ధర పలికింది. 30లక్షల 1000 రూపాయలకు కొలను శంకర్‌రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది లడ్డూ రూ.27 లక్షలు పలికింది. స్థానికేతరుడైన దాసరి దయానంద్‌రెడ్డి లడ్డూను దక్కించుకున్నారు. వేలంపాట అనంతరం ఉదయం 11 గంటలకు బాలాపూర్ గణెళిశుడి శోభాయాత్ర ప్రారంభం అయ్యింది. లడ్డూను దక్కించుకున్న అనంతరం కొలను శంకర్‌రెడ్డి మాట్లాడారు. బాలాపూర్ లడ్డూ మా కుటుంబానికి దక్కడం ఇది తొమ్మిదో సారి. ఈ లడ్డూను ప్రధాని మోదీకి అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు. 1994 నుంచి బాలాపూర్‌లో లడ్డూ వేలం పాట కొనసాగుతోంది. మొదట రూ.450తో ప్రారంభం కాగా.. 2016లో రూ.14.65 లక్షలు, 2017లో రూ.15.60 లక్షలు, 2018లో రూ.16.60 లక్షలు, 2019లో 17.60 లక్షలు, 2021లో రూ.18.90 లక్షలు, 2022లో రూ.24.60 లక్షలు పలికింది. 2020లో కరోనా కారణంగా వేలం పాట రద్దు చేశారు. బాలాపూర్ ముఖ్య కూడలిలోని బొడ్రాయి వద్ద వేలం పాట నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

## గల్ఫ్ దేశాల్లో పనిచేస్తోన్న తెలంగాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్17:** గల్ఫ్ కార్మికులు దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు పరిహారం. 2023 డిసెంబర్ 7 నుంచి చోటు చేసుకున్న ఘటనలకు ఇది వర్తిస్తుంది.గల్ఫ్ కార్మికుల స్థితిగతుల అధ్యయనానికి అడ్వైజరీ కమిటీ ఏర్పాటు ప్రజా భవన్ లో కొనసాగుతోన్న ప్రజావాణి కార్యక్రమంలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల కోసం ప్రత్యేకంగా "ప్రవాసి ప్రజావాణి" కౌంటర్ ఏర్పాటు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్ల అడ్మిషన్లలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యం.

# పటేల్ కృషితోనే తెలంగాణకు విమోచనం

### - ఆపరేషన్ పోలోతో విముక్తి కల్పించిన ఉక్కు మనిషి
### - విమోచనోత్సవాలపై ఇంతకాలం రాజకీయం
### - పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఆవిష్కరించిన కిషన్ రెడ్డి

**తెలంగాణవీణ/హైదరాబాద్,సెప్టెంబర్17:**నియంతృత్వ నిజాం నుంచి ప్రజలకు విమోచన లభించిన



రోజు ఇది అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పరేడ్ మైదానంలో జాతీయ జెండాను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవిష్కరించారు. అమరజవాన్ల స్తూపం, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు నివాళులర్పించారు. కిషన్ రెడ్డి మాట్లాడారు. నిజాంపై వేల మంది ప్రజలు వీరోచితంగా పోరాటం చేశారని కొనియాడారు. ప్రజల బలిదానాలు, త్యాగాల తరువాత తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. రజకార్ల మెడలు వంచడంలో దివంగత మాజీ ఉప ప్రధాని వల్లభాయ్ పటేల్‌ది సాహసోపేత పాత్ర అని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రజాకార్ల వారసత్వ పార్టీకి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కొమ్ముకాస్తున్నాయని దుయ్యబట్టారు. భర్కత్ పురలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను వైభవంగా నిర్వహించాలని ప్రధాన మంత్రి మోదీ ప్రకటన చేసిన తర్వాతే మిగతా పార్టీలు నిద్రలో నుంచి మేల్కొన్నాయని వ్యాఖ్యానించారు. నిజాం, రజాకార్ల ఆగడాలకు ఆపరేషన్ పోలో ద్వారా సర్దార్ పటేల్ ముగింపు పలికారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేక పోరాటంలో ఎందరో ప్రాణాలు అర్పించారు. హైదరాబాద్ స్వాతంత్ర్యం కోసం ఎందరో సైనికులు ప్రాణాలు అర్పించారని తెలిపారు. రజాకార్లు గ్రామాల్లో హత్యలు, మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాం పాలనలో మహిళలపై లెక్కలేనన్ని ఆగడాలు జరిగాయన్నారు. జలియన్‌వాలాబాగ్ తరహా ఘటన గుండ్రాంపల్లిలో జరిగిందని.. ఆ ఘటనలో ఎంతో మంది నేలకొరిగారని పేర్కొన్నారు. తెలంగాణను పాలించిన పార్టీలన్నీ ఓటు బ్యాం కు కోసమే పనిచేశాయన్నారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదన్నారు. విమో చనోత్సవాలతో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలు శోభాయ మానంగా మారాయి. పోలీసుల కవాతులు, వీవీఐపీల రాక, కళాకారుల నృత్యాలతో విమోచన వేడుకలు నభూతో నభవిష్య త్ అన్నట్లుగా సాగాయి. వేడుకల్లో కళాకారులు నృత్యాలతో అలరించారు. తెలంగాణ సంస్కృ తి ఉట్టిప డేలా సంప్రదాయ వస్త్రాలంకరణలో ప్రదర్శనలు ఇచ్చారు. మూడు రాష్ట్రా కళారూపకాల ప్రదర్శ నతో పరేడ్ గ్రౌండ్స్ పరిసరాలు మార్మోగాయి. డప్పుదరువులు, ఒగ్గు కథలతో కళాకారులు హోరెత్తించారు.

తెలంగాణవీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం....

**తెలంగాణవీణ/కాప్రా :** తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిస్తూ మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాలాభిషేకం చేశారు . ఈ సందర్భగా వారు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో అలుపు లేని ఉద్యమ పోరాటం చేసి, సావో రేవో తెలాలంటూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి నాయకత్వంలో కొట్లాడి తెచ్చుకున్న మన తెలంగాణ రాష్ట్రానికి అస్తిత్వ ప్రామాణాలకు అనుగుణంగా నూతనంగా నిర్మించుకున్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సచివాలయం ముందు ఉద్యమ పోరాటానికి ప్రతీకగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఒక స్థలాన్ని ఎంపిక చేసారని, అదే స్థలంలో ప్రస్తుత కాంగ్రెస్



ప్రభుత్వం కుట్రపూరితమైన ఆలోచనతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి సన్నాహాలు చేయడం హేయమైన చర్యగా ప్రజలు చూస్తున్నారని తెలిపారు. ఈ కుట్రపూరిత కార్యక్రమానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకాలు



చేస్తున్నారని, అందులో భాగంగానే ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తాలో ని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు నువ్వు నిరసిస్తూ చిలుక నగర్ డివిజన్ నిరసన

**తెలంగాణ వీణ/ఉప్పల్:** తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించినందుకు వ్యతిరేకంగా, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మంగళవారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్లోని బీరప్ప గడ్డ మోడ్రన్ లైబ్రరీ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ భవన్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.సచివాలయం వద్ద తెలంగాణ తల్లి కోసం కేటాయించిన స్థానంలో కేవలం రాజకీయ దురుద్దేశంతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టి, తెలంగాణ తల్లిని అవమాన పరిచరని



కార్పొరేటర్ గీతా ప్రవీణ్ గారు నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి, కాకుండా జగన్ ,ఫోటో బాలు,శ్యామ్,ఆకాష్ ,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

**- రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**- ఘనంగా కరీంనగర్ జిల్లా మహాసభ**

**తెలంగాణవీణ/హైదరాబాద్:** సమాజంలో భాద్యత గల పౌరులుగా జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. అదే సమయంలో జర్నలిస్టులపై జరిగే దాడులను ఐక్యంగా ఎదుర్కొంటూ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలోని ఎల్ ఐసీ ఏజెంట్స్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా నాల్గవ మహాసభ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ప్రత్యామ్నాయ యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూనే, జనం సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు తమ హక్కుల కోసం సంఘటితంగా ఉండాలని అన్నారు. నిరంతర అధ్యయనం, ప్రజా సమస్యలపై కథనాలు అందిస్తూ సమాజంలో తమకంటూ స్థానం పొందాలని ఆయన సూచించారు.రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని, గత ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేశాయని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ఇప్పటికే కొత్త ప్రభుత్వానికి



విన్నవించామని, ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది మాసాలు గడిచినా పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, పెన్షన్ స్కీం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఫెడరేషన్ పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలకు ప్రత్యామ్నాయం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం ఇదేనని అన్నారు. కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వంలో పదవులు పొంది పాలకులకు తలొగ్గుతూ జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తున్నాయని, పదవులు, పైరవీల కోసం జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నారని విమర్శించారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తిచేసి హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి



రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ నివేదిక సమర్పించారు. మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం, పెన్షన్ స్కీం వంటి డిమాండ్ల సాధనకు ఐఎఫ్ డబ్ల్యూజే దేశవ్యాప్తంగా పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఏ ప్రభుత్వానికి,ఏ పార్టీకి అనుకూలం,అనుబంధం కాదని, కేవలం జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిగ రఘు,కార్యదర్శులు రాజశేఖర్, బిక్షపతి, జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడుతాడి బాపురావు,యూసుఫ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయ్, మహేష్, కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, మాజీ మేయర్ రవీందర్ సింగ్, ప్రముఖ వైద్యులు బీ ఎన్ రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

---

# ఢిల్లీకి సలాం కోసమే రాజీవ్ విగ్రహం..!

**● తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు ● కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి**

**తెలంగాణ వీణ/హనుమకొండ ప్రతినిధి: సెప్టెంబర్ 17:** తెలంగాణ రాష్ట్ర సచివాలయం, తెలంగాణ అమర జ్యోతి మధ్యలో ఉండాల్సిన తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టటం తెలంగాణ తల్లిని అవమానించడమే అని ఉద్యమనేత, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి అన్నారు. మంగళవారం రేవంత్ ప్రభుత్వం తీరుకు నిరసనగా బాల సముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పశ్చిమ నియోజకవర్గ కో- ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ముఖ్య అతిథిగా హాజరైన కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి పాలభిషేకాలు నిర్వహించి, పూల మాలలు వేశారు. అనంతరం మర్రి యాదవ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ హయాంలోనే గత ప్రభుత్వ హయాంలో ఆ ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహానికి కేటాయించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజీవ్ విగ్రహ ఏర్పాటు తెలంగాణ అస్తిత్వాన్ని తాకట్టు పెట్టే సిగ్గుమాలిన చర్య అని అని విమర్శించారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తెలంగాణ ఎక్కడ ఏర్పాటు చేసిన అభ్యంతరం లేదని, మాజీ ప్రధానిగా ఆయన్ని గౌరవిస్తామన్నారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రేవంత్ ఈ చర్యలకు పాల్పడుతున్నాడని, తెలంగాణ సమాజం ఈ చర్యలను హర్షించదని అన్నారు. రాబోయే రోజుల్లో అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని కచ్చితంగా ప్రతిష్టించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, ఉడతల సారంగపాణి, తండమల్ల వేణు, నాయకులు నార్లగిరి రమేష్, నాయిముద్దీన్, జానకిరాములు, రవీందర్ రావు, విక్రమ్, ఖలీల్, రాజు, అఫ్జల్, పరుశురాములు, రామ్మూర్తి, రఘు, మహేష్, విజయ్, రాము, మహమూద్, ఫాతిమా చారి, శంకర్, అనిల్, దేవమ్మ, సర్దార్, సుధాకర్, విద్యార్థి నాయకులు రాకేష్ యాదవ్, సుమన్, వీరు, వాసు తదితరులు పాల్గొన్నారు.



# వినాయక అండ్ చిల్డ్రన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ







**తెలంగాణ వీణ/నాచారం:** శ్రీ వినాయక అండ్ చిల్డ్రన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నచరంలోని అన్నపూర్ణ కాలనీలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు..కాలనీ మహిళలు అందరు కలిసి వారి ఇళ్లల్లో స్వతాగా ఇంటి ప్రసాదం తయారు చేసి వినాయకునికి ఇష్టమైన నైవేద్యాలను మహా అన్నప్రసాదాన్ని స్వామికి నైవేద్యంగా సమర్పించారు అనంతరం మహా అన్నదాన వితరణ చేశారు.భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.కమిటీ సభ్యులు..టి వేణు కుమార్,అజయ్,మురళీ కృష్ణ,దేవేందర్ రెడ్డి,విఠల్ యాదవ్, కాలనీ మహిళలు టి రత్న కుమారి,కాంచన, జ్యోతి,ప్రమీల,వినోద,రేణుకా తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు..

**- బ్రహ్మశ్రీ చిలుమోజు వీరనారాయణ చార్యులు**

**తెలంగాణ వీణ/సుల్తానాబాద్, సెప్టెంబర్ 17:** సెప్టెంబర్ 17న శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ మహెూత్సవ జయంతి వేడుకలు మహా వైభవంగా జరుపుకుంటామని విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం మాజీ అధ్యక్షులు బ్రహ్మశ్రీ చిలుమోజు వీరనారాయణ చారి అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీరనారాయణ చార్యులు విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలవేసి, జెండా ఆవిష్కరించి, విశ్వకర్మ సంఘం సభ్యులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ కుల పెద్దలు నాయకులు వీరాచార్యులు, పూసాల ఆంజనేయులు, దాసోహం వెంకటేశ్వర్లు, జూపాక కుమారస్వామి, శ్రీమంతుల సదానందం, శ్రీమంతుల సంపత్, వెల్ది గోపాల్, లక్ష్మీనారాయణ, కృష్ణమాచారి,చంద్ర సేన చారి, సత్యనారాయణ, బాలయ్య,వెంకటాచారి, రమేష్, సంతోష్, వెంకట చారి,ఆనందం, అనిల్, అబ్బోజి రాజనందం,అభిలాష్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓయూలో ఘనంగా భారత ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు..

**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ లో జాతీయవాద విద్యార్థి నాయకుడు రమేష్ జాడి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ జాడి మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ విశ్వ గురువుగా ప్రఖ్యాతిగాంచి వివిధ దేశాలతో దౌత్య సంబంధాలను మెరుగుపరచుకోవడం ఉక్రెయిన్ రష్యా లాంటి దేశాలకు శాంతియుత సంబంధాలను నెలకొల్పడంలో కరోనా సమయంలో వివిధ దేశాలకు ఎలాంటి రుసుము లేకుండా సరఫరా చేయడం జరిగింది. కరోనా సమయంలో పేదలకు ఉచిత రేషన్ మరియు కనీస అవసరాలకు తీసుకోవడానికి కొంత మొత్తాన్ని ఇవ్వడం జరిగింది.దేశ రక్షణ ధ్యేయంగా దేశ ప్రజలనే తన కుటుంబ సభ్యులుగా భావించి దేశ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్న మోడీ పాలనలో అసాధ్యాలని సుసాధ్యాలు అవుతున్నాయి. మోడీజీ గారి నాయకత్వం దేశాన్ని మార్చే




వజ్రాయుధం .గత 10 ఏళ్ల పరిపాలనలో నరేంద్ర మోడీ రష్యా అమెరికా భూటాన్ గ్రీస్ ఫ్రాన్స్ ఈజిప్ట్ ఫిజీ బెహరాన్ మల్దీవ్స్ యు ఏ ఈ పాలస్తీనా అఫ్గానిస్తాన్ సౌదీ అరేబియా పాపువా న్యూగినియా పలావు వివిధ దేశాల నుండి అత్యుత్తమ పురస్కారాలను స్వీకరించడం జరిగింది.విద్యార్థి దశలో ఎన్ సి సి క్రమశిక్షణ నేర్చుకుని ఆర్ ఎస్ ఎస్ స్వయం సేవక్ జీవితాన్ని దేశ నిర్మాణంలో కృషి చేస్తున్నారు . విశ్వ గురువుగా ఇతర దేశాల ప్రజలు భారత దేశాన్ని చూస్తున్నారు.ఇంతటి మహోన్న వ్యక్తికి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదు నడి ఒడ్డున గల 107 సంవత్సరాల చరిత్ర గల ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ కాలేజీ ఎదుట భారత ప్రధాని నరేంద్ర మోడీ 74 జన్మది నాన్ని పురస్కరించుకొని మోడీజీ జన్మదిన వేడుకలను రమేష్ జాడి రీసెర్చ్ స్కాలర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రీసెర్చ్ స్కాలర్స్ విద్యార్థులు. వివిధ విద్యార్థి సంఘాల నాయకులు సాగర్ మణికంఠ ఎల్లన్న తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ఓయూ ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు..

**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ లో కాంగ్రెస్ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో ఓయూ లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా వలిగొండ నరసింహ మాట్లాడుతూ..కెసిఆర్ నియంతత్వ కుటుంబ గడీల పాలన నుండి విముక్తి పొంది ,నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో తెలంగాణ ప్రజలు నిజమైన ప్రజాపాలనను పొందుతున్నారు అని, ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన సెప్టెంబర్ 17న, తెలంగాణ అమరవీరులు, తెలంగాణ పోరాటయోధుల, ప్రజా పాలన స్ఫూర్తితో దేశంలో విభజన విద్వేష రాజకీయాలను వ్యాప్తి చేస్తున్న ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని ఎదుర్కొంటూ, దేశంలో స్వేచ్ఛ, సోదరా భావం పెంపొందించడం కోసం, విద్యార్థి నిరుద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కుట్రపూరితంగా యూనివర్సిటీలలో చదువుకుంటున్న మొదటి




తరం గ్రామీణ ప్రాంత ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ విద్యార్థులకు ఫెలోషిపులు తీసివేసిన కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా, ఎంతో చైతన్యవంతమైన తెలంగాణ విద్యార్థులు ప్రతిజ్ఞ తీసుకోవాలని, భారత దేశ మాజీ ప్రధాని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ గారి విగ్రహాన్ని తెలంగాణా సచివాలయం ముందు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ,తెలంగాణ విలువలు, గౌరవాన్ని హేళన చేసేలా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ వారి అనుబంధ విద్యార్థి నాయకుల తీరు సిగ్గు చేటు అని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఆర్ట్స్ కాలేజ్ వద్ద జరిగిన సమావేశంలో వలిగొండ నరసింహ అన్నారు. ఈ కార్యక్రమం లో ఓయూ విద్యార్థి నాయకులు శివ శంకర్,పార్థు, కోటేశ్, మల్లికార్జున్, హరి తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు నిర్వహించిన బీజేపీ పార్టీ శ్రేణులు..



**తెలంగాణ వీణ/నాచారం:** దేశప్ర ధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని నాచారం డివిజన్ పరిధిలో డివిజన్ అధ్యక్షులు మల్కా ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దేశ ప్రతిష్టతను, దేశ అభివృద్ధిని ప్రపంచస్తాయికి తీసుజు వెళ్లిన విశ్వ నాయకుడు మోడీ అని, ప్రతి వ్యక్తి ఎదో ఒకరూపంలో ఎదో ఒక పథకంలో లబ్దిదారునీగా లబ్దిపొందెలా పథకాలను ప్రవేశపెట్టిన ప్రజానాయకుడు అని, దేశంలో పిల్ల వాడు, రైతు, యువకుడు, విద్యావంతుడు, వృద్ధుడు, చిరు వ్యాపారులు అని ప్రతిఒక్కరు అభివృద్ధి పదంలో ముందుకు వెళ్లాలని అనునిత్యం, అహర్నిశలు కష్టపడుతున్న వ్యక్తికి శక్తికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయటం సంతోషంగా ఉందని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్,గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయకులు, మోహన్ రెడ్డి,చంద్రమౌళి, రాజి రెడ్డి, ప్రతాప్ రెడ్డి,పాదం వెంకటేష్, నవీన్ రెడ్డి,వెంకటేష్,నారాయణ్ రెడ్డి, కృష్ణ మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లాలాపేటలో చంద్రబాబు నాయుడు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ జోరుగా గణపతి లడ్డు వేలం పాటలు



**తెలంగాణ వీణ/తార్నాక:** లాలాపేట్ చంద్రబాబు నాయుడు నగర్ బడా గణపతి నిమజ్జన ఊరేగింపు భారీగా పాల్గొన్న కాలనీ వాసులు..కోహలంగా డ్యాన్స్ చేస్తూ..సందడి చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు చిన్నారులు.. కోళ్ల వెంకటేష్ యాదవ్ ఆద్వర్యంలో..వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో లాలాపేట్ లో ప్రతిష్టించిన వినాయక మండపాల వద్ద మంగళవారం గణనాధులకు ఆఖరి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించారు. అనంతరం వినాయక లడ్డు వేలం పాటలు జోరుగా కొనసాగాయి. భక్తులు పోటీ పడి వినాయుని లడ్డులను వేలంలో దక్కించు



కున్నారు.లాలాపేట చంద్రబాబునగర్ లో భారీ గణపతి వద్ద పెట్టిన రెండు లడ్డును వేలం పాటలో లచ్చుమన్న బోయ రూ 80 వేలకు, చిన్న లడ్డును బాస్కర్ అనే భక్తుడు రూ 53 వేలకు దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో నిర్వాహకులు కోళ్ల వెంకటేష్ యాదవ్, హరి, ప్రభాకర్,విఘ్నేష్,సంతు,క్రాంతి, కేదార్ తదితరులున్నారు.

## భక్తులకు ప్రసాద వితరణ చేసిన మానవసేవే మాధవసేవ టీం



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** వినాయక నిమర్జనం పురస్కరించుకొని మల్కాజిగిరి నియోజకవర్గంలోని సఫిల్గుడా మినీ ట్యాంక్ వద్దా మానవసేవే మాధవసేవ టీం ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గణనాథుడు, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామి కి పూజలు నిర్వహించి అనంతరం నిమర్జనని కి వచ్చిన భక్తులకు పులిహోర, త్రాగునీరు ప్రసాదంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, సత్యనారాయణ యాదవ్, ఎన్వి రమణ, పోచంపల్లి మహేష్ , జగపతి, మొహమ్మద్ సమీ, లింగాల రమేష్, సిద్దు, ఆదర్శ్, శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్న క్రాంతి కాలనీ ఒనర్స్ అసోసియేషన్ నవరాత్రి ఉత్సవాలు

### - కుర్రి శోభా శివశంకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**తెలంగాణ వీణ/నాచారం:**చిన్న క్రాంతి కాలనీ ఒనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కళా కోటి సింహాచారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం రోజున చెంగిచెర్ల మాజీ గ్రామపంచాయతీ సభ్యులు కుర్రి శోభా శివశంకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ముందుగా శివశంకర్ దంపతులు పూజాకార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమములో స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్,రంగ బ్రహ్మన్న, కొత్త ప్రభాకర్ గౌడ్, కొత్త విక్రమ్ గౌడ్, కుర్రి మహేష్, కొత్త మురళీ గౌడ్, జమ్మన్న గౌడ్,రసాల కుమార్ యాదవ్,పోతుగంటి అంజయ్య,బొడిగే మల్లేష్ గౌడ్,దాసరి బాలరాజు ముధిరాజు,అట్ల పరమేశం ,అనిల్ రెడ్డి, శివరాత్రి ఎల్లయ్య, కాలువ రాజు, సాయిలు గౌడ్, సతీష్ కుమార్, విక్రమ్ గౌడ్, పూదరి రాజు గౌడ్, కృష్ణ గౌడ్, చంద్ర శేఖర్ గౌడ్, రాకేష్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, ఆకుల శ్రీనివాస్ గౌడ్, బతిని శంకర్ గౌడ్ పాల్గొన్నారు.



## మల్కాజిగిరి చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరణ

### - మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మల్కాజ్గిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వి సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్,రాందాస్ సంతోష్ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్,ఉమేష్ సింగ్, వైనాలా ప్రవీణ్,చెన్నారెడ్డి,లక్ష్మి కాంత్ రెడ్డి,కొండ రెడ్డి,నరేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు చరణ్ జిత్ గౌడ్, నహీం ఖాన్,సయ్యద్ మబ్బు,శారద, ప్రభావతి, సుజాత,జాన్ బీ,భాగ్యరాని, శ్రీరామ్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడలో అంతిమ సంస్కారానికి అన్నీ కష్టాలే...

### - మనిషి చస్తే దహనానికి ప్యాకేజీల పేరుతో వేధింపులు

**తెలంగాణవీణ/కాప్రా:** కుషాయిగూడ శాంతి వనంలో చావును కూడా శాంతిగా చేయలేకపోతున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుషాయిగూడ స్మశాన వాటిక పేరు శాంతివనమైనప్పటికీ ఇక్కడ మొత్తం అశాంతికి నిలయంగా మారిపోయింది. తాగుబోతులకు అడ్డాగా మారిపోయింది. ఎవరైనా చనిపోతే అంతిమ దహన సంస్కారాలు చేయాలంటే స్మశాన వాటికలో ప్యాకేజీల పేరిట దోచుకుంటారనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి ఒక్కో చావుకు రూ 25 వేల నుంచి 40 వేల వరకు వసూలు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలీ చాలని కట్టేలతో అంతిమ దహన సంస్కారాలు చేస్తున్నారని ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ఈ మేరకు మంగళవారం చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ప్రతినిధులు కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. స్మశాన వాటికలో ప్యాకేజీల పేరిట 25 వేల నుంచి 40 వేల రూపాయలు చెల్లించుకోలేక అనేక కుటుంబాలు గోసపడుతున్నాయని వివరించారు. చాలీచాలని కట్టెలతో అధ్వానంగా అంతిమ సంస్కారాలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. కుషాయిగూడ స్మశాన వాటిక నిర్వహణ పై దృష్టి సారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## లాలాపేట్‌లో జోరుగా గణపతి లడ్డు వేలం పాటలు..



**తెలంగాణ వీణ/తార్నాక:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తార్నాక మున్సిఫల్ డివిజన్ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద మంగళవారం గణనాధులకు ఆఖరి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించారు. అనంతరం వినాయక లడ్డు వేలం పాటలు జోరుగా కొనసాగాయి. భక్తులు పోటీ పడి వినాయుని లడ్డులను వేలంలో దక్కించుకున్నారు. వినోభానగర్ లో గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని లడ్డును నాచారంకు చెందిన భక్తుడు రాజు గుప్తా రూ 1.18 లకు దక్కించుకున్నాడు.


## వేలం పాటలో 2లక్షల 50 వేలు సొంతం చేసుకున్న గణేష్ లడ్డు

### - మల్కాజ్గిరి మీడియా కన్వీనర్ గుండా నిరంజన్



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** ఈస్ట్ ఆనందబాగ్ లో నిర్వహించిన 30వ ఈస్ట్ ఆనందబాగ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాల్లో లడ్డువేలం పాటలో పాల్గొన్న మంగళవారం మల్కాజిగిరి మీడియా కన్వీనర్ గుండా నిరంజన్ సుమారుగా రెండు లక్షల 50 వేల రూపాయలతో తొమ్మిది రోజులు నిత్యం పూజలు అందుకున్న స్వామివారి లడ్డున సొం తం చేసుకున్నారు.గుండా నిరంజన్ మాట్లాడుతూ స్వామివారి లడ్డులు వేరంలో దక్కించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## పురపాలక సంఘం కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు..



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా జరిగాయి.మున్సిపల్ చైర్మన్ సుదాహేమెందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు సభ్యులు, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## నాచారం వినాయక మండపాల్లో విశేష పూజలు చేసిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్..





**తెలంగాణ వీణ/నాచారం:** నాచారం డివిజన్లో పలువు వినాయక మండపాలను దర్శించుకున్న ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు బిజెపి నాయకులు హనుమంతు బిరదర్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలు



**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** భగవాన్ విశ్వకర్మ జయంతి మహోత్సవాలు కూకట్ పల్లి యువ స్వర్ణకార సేవా సంఘం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. భాగ్యనగర్ కాలనీలోని ఏ కే గోల్డ్ వర్క్స్ జ్యువలరీ షాప్ వద్ద విశ్వ కర్మ మండపంలో భగవాన్ విశ్వకర్మ యజ్ఞం చేశారు. ఈ యజ్ఞంలో విశ్వ బ్రాహ్మణుల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యజ్ఞానంతరం భక్తులు స్వామి వారి యజ్ఞ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మద్విరాట్ జీవిత చరిత్రని, గొప్పతనాన్ని విశ్వ కర్మ భక్తులకు వినిపించారు. అనంతరం కమిటీ సభ్యులు విశ్వ బ్రాహ్మణ భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడు విశ్వనాథ చారి, ఉపాధ్యక్షులు మహ్మద్ అహ్మద్ ఖాన్, జి ఎస్ జన విజయ్ కుమార్, కోశాధికారి అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి టి డి పి నాయకుడు రామోజు శివకుమార్, నవతెలంగాణ విలేఖరి భాస్కరా చారి, కమిటీ సంయుక్త కార్యదర్శి కంసాలి సంతోష్, కమిటీ సభ్యులు శంకర్, సత్యనారాయణ, మాచర్ల మురళీ, దంతనాల సుదర్శన చారి, నరేష్, మని కుమార్, శివ, రవీంద్ర చారి,శేషా చారి, మణికుమార్, కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




## మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి..

### - ఐద్వా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వినోదా

**తెలంగాణ వీణ, మల్కాజ్గిరి:** మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వినోద తెలిపారు. మంగళవారం ఓల్డ్ నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ కార్యాలయం ప్రాంగణంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం వీరనారి మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ ఎన్ ఎన్ లక్ష్మీ దేవి చిత్రపటాలకు పూలుమాలు వేసి మహాసభలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వినోద, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కృపా సాగర్, సిఐటియు మండల కార్యదర్శి బంగారు నర్సింగ్ రావు పాల్గొన్నారు., ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వినోదా మాట్లాడుతూ. మహిళపై జరుగుతున్న అత్యాచారాలు,దాడులు హింస అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. ఫ్రా స్టాక్ కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వాలు కాగితాలకే పరిమితమైనదని , రిజర్వేషన్ అమల్లోకి తీసుకురావాలని, మహిళా హక్కుల సాధన కోసం మహిళలకు రక్షణ కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేస్తున్నామన్నారు.. బిజెపి వచ్చిన నుండి మహిళలపై దాడులు అధికంగా పెరిగిపోయాయి అని మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఎందరో మహిళలు సాయుధ పోరాటంలో మహిళలు స్వతంత్ర ఉద్యమంలో ముందుండి పోరాటం చేశారని మహిళా హక్కుల సాధన కోసం వారి ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. కెవిపిఎస్ మండల కార్యదర్శి గుంటి లక్ష్మణ్, గౌరవ అధ్యక్షురాలు పి మీనా కుమారి, అధ్యక్షురాలు ఎస్ నాగమణి, ప్రధాన కార్యదర్శి మంగ, కోశాధికారి జి సాహెన్, ఉపాధ్యక్షులు నజీమా, రాజ్యలక్ష్మి, సహాయ కార్యదర్శులు అరుణకుమారి, లక్ష్మీ పద్మావతి, కమిటీ సభ్యులు బి సునంద, కే పద్మ వి లలిత శాంత పి లలిత ఫైనాన్స్ శోభను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.






## నరిగె శృతిరమేష్ కురుమ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ

**తెలంగాణ వీణ/నాచారం:**రాజేష్ నగర్లోని జై యువ శక్తి యూత్ వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపం ఆవరణలో ఎన్ ఆర్ ఇన్ఫ్రా డెవలపర్స్ అదినేత నరిగె రమేష్ కురుమ ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, కార్పొరేటర్ పద్మారెడ్డి, కార్పొరేటర్ సిసా వెంకటేష్ , కురుమ యువ చైతన్య సమితి రాష్ట అధ్యక్షులు గొరిగే రాదికనరసింహా కురుమ, బింగి శ్రీనివాస్ యాదవ్ మరియు బింగి యోగేష్ యాదవ్ పాల్గొని పూజ కార్యక్రమాలు నిర్వహించి మహా అన్న ప్రసాద వితరణ ప్రారంభించారు.ముఖ్య అతిధులను నరిగె రమేష్ కురుమ ఘనంగా సన్మానించారు. గుడుగుంట్ల పర్వతాలు కురుమ, సీరా వెంకటేష్ కురుమ,కాసా మధు కురుమ,కర్రే కుమార్ కురుమ,నెల్లుట్ల బబ్బీ,యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సామాజిక సేవలో అంజనీపుత్ర ముందడుగు: మంచిర్యాల ఎస్సై సురేష్





**తెలంగాణ వీణ/మంచిర్యాల:** సామాజిక సేవలో అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ మరింత ముందడుగు వేయాలని వారి సేవలు ఆదర్శమని మంచిర్యాల ఎస్సై సురేష్, హిందూ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు దీపేశ్ రేన్వ అన్నారు. సోమవారం అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ సంస్థ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన . వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిదులు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఎస్సై సురేష్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు దీపేష్ రేన్వ అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ అంజనీపుత్ర యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు.సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందన్నారు, ఎండీ పిల్లి రవి మాట్లాడుతూ ప్రజల లో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అంజనీపుత్ర సంస్థ చైర్మన్ గుర్రాల శ్రీధర్, ఎండీ పిల్లి రవి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు ఎస్ .కిషన్, సదానందం, డైరెక్టర్ లు తదితరులు పాల్గోన్నారు.

## దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ఆలేరు నియోజకవర్గం లో పలుచోట్ల జాతీయ జెండాను ఎగరవేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యయాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. జాతీయ జెండాను ఆవిష్కరించారు.






## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా వేడుకలు జరిగాయి.కాలేజ్ ప్రాంగణ ఆవరణలో ప్రిన్సిపాల్ మంజుల జాతీయ జెండాను ఎగురవేశారు.అనంతం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో అమరులయ్యారని.తెలంగాణ విముక్తి కోసం భారత కేంద్ర రక్షణ శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నవాబులను భారత్ సైన్యంతో చుట్టుముట్టి భారత్ దేశం నుండి నిజాం నవాబులు రజాకారులను తరిమికొట్టారని విద్యార్థులకు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ అధికారి రాంబాబు,కాలేజ్ అధ్యాపకులు రాజు,కృష్ణ, రమేష్, హైమావతి, సుబ్బలక్ష్మి, నాగలక్ష్మి,రజిత,కాలేజ్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



69 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

## అర్జున్ టెండుల్కర్ అద్భుతమైన బౌలింగ్




ఇండియన్ క్రికెట్ గాడ్ సచిన్ టెండుల్కర్ కొడుకు అర్జున్ టెండుల్కర్ అద్భుతమైన బౌలింగ్ తో అదరగొట్టాడు. కెప్టెన్ కె తిమ్మప్పయ్య మెమోరియల్ ఇన్విటేషనల్ క్రికెట్ టోర్నమెంట్ లో దుమ్మురేపాడు. అతడి బౌలింగ్ దాటికి ప్రత్యర్థి బ్యాటర్లు ఇలా వచ్చి.. అలా వెళ్లిపోయారు. ఇక ఈ టోర్నీలో గోవాకు అర్జును ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. కాగా.. లేటెస్ట్ గా కర్ణాటకతో జరిగిన మ్యాచ్ లో 9 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అర్జున్ పేస్ బౌలింగ్ ముందు కర్ణాటక ప్లేయర్లు నిలవలేకపోయారు. ఈ మ్యాచ్ కు సంబంధించి మరిన్ని వివరాల్లోకి వెళితే..ఇన్విటేషనల్ క్రికెట్ టోర్నమెంట్ లో సచిన్ కొడుకు అర్జున్ టెండుల్కర్ చెలరేగిపోయాడు. తన పదునైన పేస్ బౌలింగ్ తో జట్టుకు తిరుగులేని విజయాన్ని అందించాడు. ఈ టోర్నీలో భాగంగా గోవాకు ఆడుతున్న అర్జున్.. ఆతిథ్య కర్ణాటకతో జరిగిన మ్యాచ్ లో ఏకంగా 9 వికెట్లతో ఘనత వహించాడు. ఈ మ్యాచ్ లో తొలి ఇన్నింగ్స్ లో 5 వికెట్లు పడగొట్టగా.. రెండో ఇన్నింగ్స్ లో 4 వికెట్లతో సత్తాచాటాడు. ఓవరాల్ గా 26.3 ఓవర్లు వేసి 87 రన్స్ ఇచ్చి 9 వికెట్లు నేలకూల్చాడు. అర్జున్ బౌలింగ్ దాటికి కర్ణాటక బ్యాటర్లు ఇలా వచ్చి.. అలా వెళ్లిపోయారు. కొద్దిసేపు కూడా క్రీజ్ లో నిలవలేకపోయారు. సచిన్ కొడుకు అద్భుతమైన బౌలింగ్ చేయడంతో.. ఇన్నింగ్స్ 189 పరుగుల తేడాతో గోవా టీమ్ ఘన విజయం సాధించింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన కర్ణాటక తొలి ఇన్నింగ్స్‌లో 103 పరుగులకు ఆలౌట్ కాగా.. అర్జున్ 13 ఓవర్లు వేసి 41 రన్స్ ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం గోవా తమ ఫస్ట్ ఇన్నింగ్స్ లో 413 పరుగులు చేసింది. అభినవ్ తేజ్ రానా(109) సెంచరీతో కదం తొక్కాడు. ఇక రెండో ఇన్నింగ్స్ లో కూడా కర్ణాటక బ్యాటర్లు దారుణంగా విఫలం అయ్యారు. దాంతో 121 రన్స్ కే కుప్పకూలి ఘోర పరాజయాన్ని చవిచూసింది. రెండు ఇన్నింగ్స్ ల్లో కూడా అర్జున్ బౌలింగ్‌ను ఆడలేకపోయిన కర్ణాటక టీమ్ ఓడిపోయింది. కాగా.. ఇప్పటి వరకు సీనియర్ లెవెల్లో 49 మ్యాచ్ లు ఆడి.. 68 వికెట్లు పడగొట్టాడు. అలాగే 13 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల్లో 21 వికెట్లు తీశాడు.

# ముంబై కొత్త కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్




ముంబై ఇండియన్స్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన జట్టుగా నిలిచింది. రోహిత్ శర్మ కెప్టెన్సీలో ముంబై జట్టు 5 ఐపీఎల్ ట్రోఫీలు గెలుచుకుంది. అయితే, ఐపీఎల్ 2024లో ముంబై ఇండియన్స్ దారుణ పరిస్థితులు ఎదుర్కొంది. ఇదే క్రమంలో హార్దిక్ పాండ్యాను ముంబై ఇండియన్స్ జట్టులోకి తీసుకొచ్చి, కెప్టెన్‌గా చేశారు. అదే సీజన్‌లో ముంబై ఫ్లాప్ అయింది. గత సీజన్‌లో జరిగిన తప్పులను సరిదిద్దుకొని పాత వైభవం తీసుకరావాలని ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజీ కోరుకుంటోంది. ఈ క్రమంలో ఐపీఎల్ 2025 మెగా వేలంలో కొత్త ఆటగాళ్లను తీసుకునేందుకు కసరత్తులు మొదలుపెట్టింది. దీంతో ప్రస్తుతం ఉన్న జట్టులో కీలక మార్పులు చేసేందుకు రెడీ అవుతోంది. ఈ క్రమంలో ముంబై జట్టులో 3 కీలక మార్పులు చేయనుంది. రోహిత్ శర్మ ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు ముంబై ఇండియన్స్‌కు దూరమయ్యే ఛాన్స్ ఉంది. ముంబై కెప్టెన్‌గా తనను తొలగించి పాండ్యాను ఎన్నుకోవడం.. ఆ తర్వాత జరిగిన పరిణామాలు ముంబైకి ఇదే చివరి సీజన్ అంటూ చెప్పడంతో ఈ వార్తలకు బలం చేకూరింది. అయితే, వీటిపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. రోహిత్ శర్మ ముంబై ఫ్రాంఛైజీని వీడితే.. లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వంటి జట్లు హిట్‌మ్యాన్‌ను దక్కించుకునేందుకు సిద్ధంగా ఉన్నాయి. మరికొన్ని నెలల్లో ఏం జరగనుందో తెలియాల్సి ఉంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తన సారథిని మరోసారి మార్చే అవకాశం ఉందంటూ వార్తల వస్తున్నాయి. టీ20 ఫార్మాట్‌కు ఇప్పటికే కెప్టెన్‌గా పనిచేసిన సూర్యకుమార్ యాదవ్ ముంబై కెప్టెన్సీ రేసులో ముందున్నాడు. గత సీజన్‌లో ముంబై కెప్టెన్‌గా హార్దిక్ ఘోరంగా విఫలమవ్వడంతో.. ఈ ఏడాది కెప్టెన్సీలో మార్పు అంశం బయటకు వచ్చింది. ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ ఇద్దరూ ముంబై జట్టును వీడితే.. నూతన కెప్టెన్‌గా టీమ్ ఇండియా స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ముంబై కెప్టెన్‌గా మారే ఛాన్స్ ఉంది. అయితే, ఇందుకు చాలా తక్కువ ఆస్కారం ఉంది. సూర్య ముంబైకి అందుబాటులో లేకపోతే.. జస్‌ప్రీత్ బుమ్రా ముంబై క్యాంప్ జట్టుకు కెప్టెన్ అయ్యే ఛాన్స్ ఉంది.

## ట్రిపుల్ సెంచరీకి చేరువలో కుల్దీప్ యాదవ్!



చెన్నై వేదికగా సెప్టెంబర్ 19 నుండి భారత్, బంగ్లాదేశ్ మధ్య మొదటి టెస్ట్ ప్రారంభం కానుంది. స్పిన్‌కు స్వర్గధామమైన చెన్నై పిచ్‌పై స్పిన్నర్లు చెలరేగనున్నారు. ఈ క్రమంలో భారత చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అరుదైన రికారుపై కన్నేశాడు. చెన్నై టెస్ట్‌లో కుల్దీప్ మరో ఆరు వికెట్లు తీస్తే.. అంతర్జాతీయ క్రికెట్‌లో 300 వికెట్ల మైలురాయిని అందుకుంటాడు. ఇప్పటివరకు 12 టెస్ట్‌ల్లో 53, 106 వన్డేల్లో 172, 40 టీ20ల్లో 69 వికెట్లు పడగొట్టాడు. కుల్దీప్ యాదవ్ టెస్ట్‌ల్లో 4, వన్డేల్లో 2, టీ20ల్లో 2 సార్లు ఐదు వికెట్ల ఘనతలు సాధించాడు. టెస్ట్, వన్డేల్లో ఇది సాధ్యమే అయినా.. టీ20ల్లో ఐదు వికెట్స్ ఘనత సాధించడం మాములు విషయం కాదు. అందులోనూ రెండుసార్లు ఈ ఘనత అందుకున్నాడు. అంతేకాదు ఈ చైనామన్ స్పిన్నర్ రెండు వన్డే హ్యాట్రిక్‌లు కూడా తీశాడు?. అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే (953) ఉన్నాడు. భారత్ తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో 300 వికెట్ల మార్కును 12 మంది దాటారు. కుల్దీప్ 13వ బౌలర్‌గా నిలవనున్నాడు.

## ఐదోసారి ఛాంపియన్స్ ట్రోఫీ భారత్ కైవసం



ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ 2024 ఫైనల్ మ్యాచ్ ఆతిథ్య చైనా, భారత్ మధ్య జరిగింది. భారత జట్టు ఆరోసారి ఫైనల్ ఆడుతుండగా, చైనాకు ఇది తొలి ఫైనల్. చైనా జట్టు తొలిసారి టైటిల్‌ను చేజిక్కించుకోవాలని ప్రయత్నించి టీమ్‌ఇండియాకు గట్టి పోటీనిచ్చింది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో భారత హాకీ జట్టు మరోసారి తన సత్తాను చాటుకుంది. భారత హాకీ జట్టు 1-0తో చైనాను ఓడించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఆసియా ఛాంపియన్‌షిప్ 2024 ఫైనల్‌లో, నాల్గవ క్వార్టర్‌లో మొదటి గోల్ చేయడం ద్వారా భారత హాకీ జట్టు చైనాపై 1-0 ఆధిక్యాన్ని సాధించింది. నాలుగో క్వార్టర్ 7వ నిమిషంలో జుగ్‌రాజ్ సింగ్ భారత్ తరపున ఈ గోల్ చేశాడు. ఈ విధంగా మూడు క్వార్టర్ల తర్వాత ఒక గోల్ చేసి భారత్ ఫైనల్‌లో ముందంజ వేసింది. ఫైనల్ మ్యాచ్‌లో భారత్, చైనాల మధ్య మూడు క్వార్టర్ల పాటు టై అయినప్పటికీ, నాలుగో క్వార్టర్ 7వ నిమిషంలో జుగ్రాజ్ సింగ్ అద్భుతమైన పాస్‌ను గోల్‌గా మలిచి భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. దీని తర్వాత నాలుగో క్వార్టర్ మిగిలి ఉన్న సమయంలో టీమిండియా ఆటగాళ్లు చైనాకు పునరాగమనానికి అవకాశం ఇవ్వలేదు. తద్వారా భారత హాకీ జట్టు ఐదోసారి ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. చైనాకు రజత పతకం దక్కనుంది. 2024 ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్థాన్ కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఈ టోర్నీలో భారత జట్టు తన సత్తాను చాటింది. గతంలో భారత్ 2011, 2016, 2018, 2021లో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ టైటిళ్లను గెలుచుకుంది. ఇప్పుడు 2024లో జరిగిన ఈ టోర్నీని గెలుచుకోవడంలో జట్టు విజయం సాధించింది. అయితే 2016 టోర్నీలో భారత్, పాకిస్థాన్ సంయుక్తంగా గెలిచాయి. ఈ టోర్నీలో అత్యంత విజయవంతమైన రెండో జట్టు పాకిస్థాన్, మూడుసార్లు టైటిల్ గెలుచుకోవడంలో విజయం సాధించింది. ఈసారి పాకిస్థాన్ జట్టు కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. చైనా జట్టు తొలిసారి ఫైనల్ చేరి రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

# తొలి విజయం కోసం ఎదురుచూస్తోన్న బంగ్లా పులులు



భారత్, బంగ్లాదేశ్ మధ్య టెస్టు సిరీస్‌కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది. గురువారం (సెప్టెంబర్ 19) నుంచి ప్రారంభం కానున్న ఈ సిరీస్ ఇరు జట్లకు ఎంతో కీలకం.ఎందుకంటే, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టు ఫైనల్ చేరాలంటే ఈ సిరీస్‌ను తప్పక గెలవాలి. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో బంగ్లాదేశ్ ఫైనల్ రేసులో నిలవాలంటే తప్పనిసరిగా గెలవాలి. దీంతో ఈ సిరీస్‌లో ఇరు జట్ల నుంచి తీవ్ర పోటీ నెలకొనే అవకాశం ఉంది.గణాంకాల ప్రకారం ఇక్కడ భారత జట్టు అత్యంత పటిష్టంగా ఉంది. ఎందుకంటే బంగ్లాదేశ్‌తో టీమిండియా మొత్తం 13 టెస్టు మ్యాచ్‌లు ఆడింది. ఈ క్రమంలో భారత జట్టు 11 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. బంగ్లాదేశ్ జట్టు ఇప్పటి వరకు భారత్‌పై ఒక్క టెస్టు మ్యాచ్ కూడా గెలవలేదు. అయితే 2 మ్యాచ్‌ల్లో డ్రా చేసుకోగలిగింది. తద్వారా భారత్‌తో సిరీస్‌ను డ్రా చేసుకోగలిగితే బంగ్లాదేశ్ జట్టుకు అది గొప్ప విజయం అవుతుంది. భారత్, బంగ్లాదేశ్‌లు చివరిసారిగా 2022లో టెస్టు సిరీస్ ఆడాయి. ఈ రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా 2-0 తేడాతో కైవసం చేసుకుంది. అయితే, ఇక్కడ గమనించాల్సిన ప్రధాన అంశం ఏమిటంటే.. చివరి టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు ఉత్కంఠ విజయం సాధించింది. అంటే బంగ్లాదేశ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టు 227 పరుగులు చేయగా, భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 314 పరుగులకు ఆలౌటైంది. బంగ్లాదేశ్ టెస్టు జట్టు: నజ్ముల్ హొస్సేన్ శాంటో (కెప్టెన్), మహ్మద్ హసన్ జాయ్, జకీర్ హసన్, షాద్మాన్ ఇస్లాం, మోమినుల్ హక్, ముష్ఫికర్ రహీమ్, షకీబ్ అల్ హసన్, లిట్టన్ కుమార్ దాస్, మెహిదీ హసన్ మిరాజ్, తైజుల్ ఇస్లాం, నయీమ్ హసన్, నహిద్ రాణా, హసన్ , తస్కిన్ అహ్మద్, సయ్యద్ ఖలీద్ అహ్మద్, జాకర్ అలీ.భారత టెస్టు జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), యస్స్వవి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, సర్ఫరాజ్ ఖాన్ , కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ , మహ్మద్ సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, యష్ దయాల్.


GS9TV తెలుగు

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న

GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు

అన్ని జిల్లాల నుండె విలేకరులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

8328209811

9703024024

# లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్న వారు మాకు ఫిర్యాదు చేయండి..

## జానీ మాస్టర్ పై చర్యలుంటాయి.. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కామర్స్ ప్రకటన..



తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్యానెల్ వాళ్లు మహిళా కొరియోగ్రాఫర్ నుండి వచ్చిన ఫిర్యాదును స్వీకరించినట్టు తెలిపారు. తెలుగు ఫిల్మ్ %ద% టీవీ డ్యాన్సర్స్ %ద% డ్యాన్స్ డైరెక్టర్స్ అసోసియేషన్‌లో ప్రముఖ కొరియోగ్రాఫర్ మీద వచ్చిన ఈ ఫిర్యాదును పరిష్కరించడానికి కమిటీని ఏర్పాటు చేశామన్నారు.ప్రస్తుతం ఈ ఫిర్యాదు విచారణ ప్రక్రియలో ఉందన్నారు. అంతేకాదు ఆరోపణలు ఎదుర్కొంటున్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్.. ఆయనపై ఆరోపణల నేపథ్యంలో విచారణ పూర్తయ్యే వరకు ఆయన్ని ఆ పదవి నుంచి తప్పిస్తున్నట్టు కమిటీ మధ్యంతర నివేదికను ఇవ్వడం జరిగింది.


తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్- లైంగిక వేధింపుల పరిష్కార ప్యానెల్ లో . దామోదర్ ప్రసాద్,. సెక్రటరీ కన్వీనర్, ఝాన్సీ, చైర్‌పర్సన్, ఇంటర్నల్ సభ్యులు: తమ్మారెడ్డి భరద్వాజ, సుచిత్రా చంద్రబోస్, వివేక్ కూచిభొట్ల, ప్రగతి మహావాది

ఎక్స్ టర్నల్ సభ్యులు: రామలక్ష్మి మేడపాటి, సామాజిక కార్యకర్త మరియు మీడియా నిపుణురాలు, కావ్య మండవ, న్యాయవాది, POSH నిపుణురాలు

ఏదైనా లైంగిక వేధింపుల ఫిర్యాదుల విషయంలో మహిళలు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్‌ను సంప్రదించవచ్చని కోరింది. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫీసుల బయట కంప్లైంట్ బాక్స్ ఉంటుంది. ఎవరైనా ఫిర్యాదు చేయదలుచుకున్న వారు ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల మధ్య కంప్లైంట్ చేయవచ్చు.అంతేకాదు కంప్లైంట్ నిమిత్తమై మమ్మల్ని పోస్ట్ లేదా కొరియర్ ద్వారా క్రింది చిరునామాకు పంపవచ్చునని ఓ అడ్రస్ మెన్షన్ చేశారు.

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, డా. డి. రామానాయుడు బిల్డింగ్ కాంప్లెక్స్, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500 096. ఫిర్యాదులను నమోదు చేయడానికి ప్రత్యేక ఫోన్ నంబర్ వాట్సాప్ లేదా టెక్స్ట్ నెం. 9849972280, ఈమెయిల్ ఐడీ: **complaints@telugu-filmchamber.in**

# ధనుష్ దర్శకత్వంలో మరో సినిమా!



తమిళ కథానాయకుడు ధనుష్ నటనలోనే కాకుండా దర్శకత్వంలో కూడా తన ప్రతిభను చూపిస్తున్నాడు. ఇటీవల ఆయన నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'రాయన్'తో మంచి ప్రశంసలే అందుకున్నాడు. ప్రస్తుతం నటుడిగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతోన్న పలు ప్రాజెక్టులతో ధనుష్ బిజీగా వున్నాడు. ఈ కోలీవుడ్ కథానాయకుడు తెలుగు దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో కుబేర అనే చిత్రంలో కూడా నటిస్తున్నాడు. అక్కినేని నాగార్జున ఈ చిత్రంలో ముఖ్యపాత్రను చేస్తున్న సంగతి తెలిసిందే. రష్మిక మందన్న ఈ చిత్రంలో హీరోయిన్. తెలుగు నిర్మాణ సంస్థ ఏషియన్ ఫిలిమ్స్ పతాకంపై సునీల్ నారంగ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాగా 'రాయన్'తో అందరి మెప్పు పొందిన ధనుష్ ఇదే ఎనర్జీతో మరో చిత్రంలో నటించడానికి అంగీకరించాడు. రా అండ్ రస్టిక్ ఫిల్మ్‌గా తెరకెక్కించిన రాయన్ చిత్రం కమర్షియల్‌గా ఆశించిన ఫలితం ఇవ్వకపోయినా దర్శకుడిగా ధనుష్ మేకింగ్‌కు, యాక్టింగ్‌కు మంచి మార్కులే పడ్డాయి. కాగా ధనుష్ తాజా సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన మంగళవారం వెలువడింది. డాన్ ప్రొడక్షన్స్ అనే నూతన నిర్మాణ సంస్థలో ఆయన తన కెరీర్‌లో 52వ చిత్రాన్ని అంగీకరించాడు. అయితే ఈ చిత్రానికి ఎవరు దర్శకత్వం వహించనున్నారు... ఎలాంటి కాన్సెప్ట్‌తో ఈచిత్రం రాబోతుందనే వివరాలు తెలియాల్సి వుంది. అయితే ఈ చిత్రం కూడా నటుడు ధనుష్ దర్శకత్వంలోనే రూపొందే అవకాశం వుందని కోలీవుడ్ సినీ వర్గాలు అంటున్నాయి.

# ఇండస్ట్రీలో నేను సేఫ్..

## శ్రద్ధ శ్రీనాథ్ కామెంట్స్ వైరల్



ఇటీవల కాలం లో సౌత్ ఇండస్ట్రీలో స్టార్ నటులపై లైంగిక ఆరోపణలు సంచలనగా మారి పోతున్నాయి అన్న విషయం తెలిసిందే. మొన్నటి వరకు కేరళ ఇండస్ట్రీలో హేమ కమిటీ నివేదిక ఎంత ప్రకంపనలు సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.ఎంతోమంది సినీ ప్రముఖులు ఇక తమ సహచర నటి మణులపై పాల్పడిన వేధింపులు అని ఒక్కొక్కటిగా బయటికి వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఎంతోమంది స్టార్స్ వివాదాల్లో చిక్కుకుంటున్నారు అన్న విషయం తెలిసిందే.ఇలా ఒక్కొక్కటిగా బయటికి వస్తున్న సంచలన నిజాలు చూసి సినిమా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన ప్రతి ఒక మహిళ కూడా ఇలా వేధింపులు ఎదుర్కొనే ఉంటుంది అని అందరూ అనుకుంటున్నారు. ఇలాంటి సమయంలో హీరోయిన్ శ్రద్ధ శ్రీనాథ్ చేసిన కామెంట్స్ కాస్త వైరల్ గా మారిపోయాయి. ఇండస్ట్రీలో ఇలా లైంగిక వేధింపులు పేరుకుపోయాయి అందరూ అనుకుంటూ ఉండగా.. తనకు మాత్రం ఇలాంటి చేదు అనుభవాలు ఎదురు కాలేదు అంటూ హీరోయిన్ శ్రద్ధ శ్రీనాథ్ చెప్పుకు వచ్చింది.ఇలా కేరళ ఇండస్ట్రీలో లైంగిక వేధింపులపై హేమ కమిటీ రిపోర్టు సంచలనాలు సృష్టిస్తున్న వేళ హీరోయిన్ శ్రద్ధ శ్రీనాథ్ చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారిపోయాయి. నేను ఇండస్ట్రీలో సురక్షితంగానే ఉన్నాను. ఎలాంటి ఇబ్బంది కలగకపోవడం నా అదృష్టం. కానీ ఇది అందరికీ వర్తిస్తుంది అని మాత్రం నేను చెప్పలేను. వర్క్ ప్లేస్ లో అభద్రత ఉండవచ్చు.ఇప్పటికీ కొంతమంది ఇబ్బంది పడుతూనే ఉన్నారు. ఈ వేధింపులను అరికట్టడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలి అంటూ హీరోయిన్ శ్రద్ధ శ్రీనాథ్ కామెంట్స్ చేసింది. కాగా ఈమె టాలీవుడ్ లో నాని హీరోగా నటించిన చర్చి మూవీలో నటించగా ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయింది. అప్పటినుంచి ఈమెను టాలీవుడ్ లో నానిహీరోయిన్ అని పిలవడం మొదలుపెట్టారు ప్రేక్షకులు.

# సత్యదేవ్ జీబ్రా ఫస్ట్ లుక్

సహాయ నటుడిగా కెరీర్ ప్రారంభించి.. జ్యోతిలక్ష్మి సినిమాతో పూర్తి స్థాయి హీరోగా మారాడు సత్యదేవ్ ఆయన సినిమాలు భారీ రేంజ్‌లో హిట్లు కాకపోయినా.. ఉన్నంతలో కాస్త బెటర్‌గానే పర్‌ఫార్మ్ చేస్తుంటాయి. కెరీర్ బిగెనింగ్ నుంచి సత్యదేవ్ కథా బలమున్న సినిమాలనే చేస్తూ వస్తున్నాడు. హీరోగానే కాకుండా మధ్య మధ్యలో కీలక పాత్రల్లోనూ మెరుస్తున్నాడు. ప్రస్తుతం సత్యదేవ్ మూడు సినిమాలను లైన్‌లో పెట్టాడు. అందులో 'జీబ్రా' ఒకటి. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరిని ఆకట్టుకుంది. అయితే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఈ క్రమంలోనే తాజాగా మూవీ నుంచి విడుదల తేదీని లాక్ చేశారు మేకర్స్. ఈ మూవీని అక్టోబర్ 31న తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ మూవీలో సత్య సూర్య అనే పాత్రలో కనిపించబోతున్నాడు. యాక్షన్ క్రైమ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సత్యదేవ్‌కు జోడీగా ప్రియా భవానీ శంకర్, నటిస్తుంది. పుష్ప సినిమాతో ఫేమస్ అయిన ధనంజయ (జాలిరెడ్డి) ఈ సినిమాలో కీలకపాత్ర పోషిస్తున్నాడు. కాగా ఈ చిత్రాన్ని ఓల్డ్ టౌన్ పిక్చర్స్, పద్మ ఫిలిమ్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, బాలసుందరం, దినేష్ సుందరం సంయుక్తంగా నిర్మిస్తున్నారు.













Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written